శనివారం 9 జనవరి 2010

ఈనాడు తమిళనాడు

# శిశువుకు అరుదైన శస్త్ర చికిత్స

**చెన్నై, న్యూస్‌టుడే:** శ్వాస, ఆహార నాళాల మధ్య ఉబ్బడం కారణంగా శ్వాస పీల్చుకోలేక ఇబ్బంది పడుతున్న రెండు నెలల శిశువుకు పోరూరు శ్రీరామచంద్ర వైద్య వర్సిటీ ఆసుపత్రి వైద్య నిపుణులు అరుదైన శస్త్రచికిత్స చేశారు. శుక్రవారం వర్సిటీ వర్గాలు విడుదల చేసిన ప్రకటనలో... శిశువు తల్లిదండ్రులు ప్రాథమిక పరీక్షలు చేయించినా లోపం తెలియకపోవడంతో శ్రీరామచంద్రకు తీసుకొచ్చారు. శిశు వైద్య నిపుణులు తక్షణమే అప్రమత్తమై అరుదైన శస్త్రచికిత్సతో లోపాన్ని అతి స్వల్ప వ్యవధిలో సరిదిద్దారు. ప్రస్తుతం శిశువు పరిపూర్ణ ఆరోగ్యంతో సాధారణ పరిస్థితికి వచ్చిందని తెలిపారు. అందుబాటులో ఉన్న అత్యాధునిక వైద్య సాంకేతిక పరికరాలతో లోపాన్ని వెంటనే గుర్తించగలిగారని తదనంతరం శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారని వివరించారు.